# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 24-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 127 పేజీలు:6 వెల: రూ.1/-


## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జనవరి 23:రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 27వ తేదీ నుంచి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. జనవరి 28 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మార్చి 4 నాటికి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ముగియనుంది. ఈ ప్రక్రియ మొత్తం 37 రోజుల్లో ముగియనుంది. మార్చి 5 నుంచి 19వ తేదీ వరకు అప్పీళ్లకు అవకాశం కల్పించనున్నారు. టీచర్ల నుంచి దరఖాస్తులు అందిన 15 రోజుల్లో అప్పీళ్లను పరిష్కరించనున్నారు.

టీచర్ల పదోన్నతులు, బదిలీలపై ఈనెల 15న ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీల సమక్షంలో మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి సమగ్రంగా చర్చించిన విషయం తెలిసిందే. చర్చలు ఫలప్రదం కాగా, తాజాగా సీఎం కేసీఆర్ మార్గదర్శనం, ఆమోదం మేరకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్రంలో బదిలీలు, పదోన్నతులపై సాధారణ పరిపాలన శాఖ గతంలో నిషేధం విధించింది. ఈ మేరకు జీవో-91ను జారీచేయగా, ఈ నిషేధాన్ని ఎత్తివేస్తూ గురువారం రాత్రి జీఏడీ జీవోను విడుదల చేసింది.

## 24 న ఉస్మానియా యునివర్సిటీ లో కర్పూరి ఠాకూర్ 99వ జయంతి వేడులు

హైదరాబాద్ జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్).ప్రజల మనసులు గెలుచుకున్న వీరుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి- జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ 99వ జయంతిని ఈ నెల 24 న ఉస్మానియా యునివర్సిటీ లోని ఐఇటిఇ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నట్లు జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ చర్మెన్ డి. అశోక్, కన్వీనర్ ఎం.సూర్యనారాయణ లు తెలిపారు.లెజెండరీ లీడర్ శతజయంతి సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, ప్రజలు ఉన్నత విద్యను అభ్యసించకుండా ఉన్న అడ్డంకిని కూల్చివేసేందుకు 10వ తరగతిలో ఆంగ్లాన్ని తప్పనిసరి సబ్జెక్ట్‌గా తొలగించడంతో పాటు ఆయన జీవితం , ఆయన తీసుకున్న కొన్ని మైలురాయి నిర్ణయాలను ప్రతిబింబించాయన్నారు. ఓబీసీకి 26 శాతం రిజర్వేషన్లు కూడా ప్రవేశపెట్టడమే కాకుండా ఈబీసీ, అగ్రవర్ణాల్లోని మహిళలు, పేదలు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పేదలు, సామాజికంగా వెనుకబడిన వారికి సహాయం చేయాలనే అతని ఆలోచనను కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక ప్రభుత్వాలు అనుకరిస్తున్నాయని తెలిపారు.జన్ నాయక్ 1924 జనవరి 24న పితౌంఝియా గ్రామంలో జన్మించాడు.1988లో అప్పటి బీహార్ ముఖ్యమంత్రి భగవత్ ఝా ఆజాద్ చేత ఈ గ్రామం పేరును కర్పూరి గ్రామం గా మార్చారు. ఈ గ్రామం నుండి రావడం అరుదైన గౌరవం. ఏదైనా బీహార్ సీఎం, అది కూడా ప్రతిపక్ష శిబిరం నుంచి వచ్చిన సీఎం కావడం కూడా విశేషం.1952 నుంచి 1985 వరకు తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన జన్ నాయక్ ఓటమి ఎరుగని రీతిలో నిలిచారు. అతను 1977లో సమస్తిపూర్‌లో లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. ప్రతిపక్షం నుండి ప్రముఖ వాణిని వినిపించిన జన్‌నాయక్, మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వంలో 1967లో బీహార్ డిప్యూటీ సీఎం అయ్యాడు , 1970లో సీఎం పీఠాన్ని అలంకరించాడు. అయితే అతనికి మొదటి ఆరు నెలలు మాత్రమే లభించింది. సీఎం హోదాలో 10వ తరగతి వరకు విద్యను ఉచితంగా అందించడంతోపాటు పాఠశాల పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందించడం వంటి అనేక విద్యా సంస్కరణలను ఆయన ప్రారంభించారు. అతను లాభాపేక్ష లేని భూముల నుండి అద్దెను కూడా మాఫీ చేశాడు.వ్యక్తిగత స్థాయిలో, జన్ నాయక్ కర్పూర్ ఠాకూర్‌కి "ఇటుక ఇల్లు" లేదా "బ్యాంక్ బ్యాలెన్స్" లేదు. అతను తన సరళత మరియు నిజాయితీ విషయం లో ఎల్లప్పుడూ అందరికీ గుర్తుంటారు. మానవత్వంపై ఆయనకు అచంచల విశ్వాసం ఉండేది. "రేపు నువ్వు చనిపోయేలా జీవించు" లేదా ఎప్పటికీ జనం లో జీవించి ఉన్నట్టు జీవించు" అనేవారు, అదే అతని జీవితానికి మార్గదర్శక శక్తి.

## కెటీఆర్ చేతుల మీదుగా అమెజాన్ ఎయిర్ కార్గో ప్రారంభం..




హైదరాబాద్, జనవరి 23:శంషాబాద్ విమానాశ్రయంలో అమెజాన్ ఎయిర్‌కార్గో విమానమైన ప్రైమ్ ఎయిర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెజాన్ బృందాన్ని అభినందించారు. ఇప్పటికే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లోనే ఉందని గుర్తు చేశారు.. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా రూ.36వేల 300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నదని చెప్పారు. ఏవియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడించారు. హైదరాబాద్ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్ అని చెప్పారు. హైదరాబాద్ గ్రీన్‌సిటీ అవార్డును సొంతం చేసుకున్నదని తెలిపారు. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో తెలంగాణ రెండో స్థానంలో ఉన్నదని చెప్పారు. గత ఏడేండ్లుగా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

## బాధితులకు న్యాయం చేయడానికి ప్రజా దివాస్ - అదనపు ఎస్పీ చంద్రయ్య



రాజన్న సిరిసిల్ల, జనవరి 23 (నేటినిజం ప్రతినిధి): బాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు.సోమావారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో 10 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని,బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెన్డింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్ హెచ్ ఓ లను ఆదేశించినట్లు చెప్పారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు.భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము మరియు ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చు..సివిల్ తగాదల్లో ఏ అధికారి కూడా తలదూర్చకిడదని ఏ అధికారి ఐన సివిల్ తగాదల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని అదనపు ఎస్పీ చెప్పారు..

## అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ఉచితం : మంత్రి తలసాని



హైదరాబాద్, జనవరి 23: ప్రజలు కంటి చూపు సంబంధ సమస్యలతో బాధపడకూడదు అనే ఆలోచనతోనే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

అంబర్‌పేట నియోజకవర్గంలో కంటి వెలుగు శిబిరాలను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మీడియాతో మాట్లాడారు. కంటి వెలుగు అనేది ఒక గొప్ప కార్యక్రమం అని ప్రశంసించారు. ఈ శిబిరాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్ళద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్ లను కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు. పేద ప్రజలు కంటి పరీక్షలు, ఆపరేషన్‌ల కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

దేశంలో ఎవరూ చేయని విధంగా సీఎం కేసీఆర్ పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టారని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 250 కోట్లను ఖర్చు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే తయారు చేసిన సుమారు 55 లక్షల కళ్ళద్దాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అన్ని కాలనీలు, బస్తీలలోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

## ఈహెచ్ఎస్ అమలుకు మంత్రి హరీశ్‌రావుతో చర్చించాం: టీఎన్జీవో అధ్యక్షుడు



హైదరాబాద్, జనవరి 23: ఉద్యోగులకు ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కోరినట్లు టీఎన్జీవో అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. ఈ మేరకు ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఉద్యోగుల చందాతో కూడిన ఆరోగ్య కార్డుల పథకం అమలుకు రంగం సిద్ధం చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు. ఉద్యోగ సంఘాల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన హరీశ్‌రావు ఈహెచ్ఎస్ అమలు చేయడం కోసం ఉత్తర్వులు ఇవ్వాలని హెల్త్ సెక్రటరీ రిజ్విని ఆదేశించారు.

ఇందులో ప్రధానంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్లు అందరూ నగదు రహిత వైద్య సదుపాయాన్ని అమలు చేయడం కోసం ఒక శాతం మూలవేతనంలో చందా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా తన వాటాగా నగదును ట్రస్ట్‌కు చెల్లించాలని కోరినట్లు రాజేందర్ తెలిపారు. అదేవిధంగా 317 జీవో అమలులో స్పౌస్ కేసుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరామన్నారు.

ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో జీతాలు, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. పెండింగ్ పీఆర్సీ జీవోలను విడుదల చేయాలని కోరామన్నారు. రాష్ట్రంలో 1-7-2023 నుంచి అమలు అయ్యేలా నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు.

## సజావుగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లు పూర్తి : మంత్రి గంగుల కమలాకర్



హైదరాబాద్, జనవరి 23: రాష్ట్రంలో వానాకాలం ధాన్యం సేకరణ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముగిసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న వ్యవసాయ అనుకూల విధానాలతో ధాన్యం సేకరణ ఏఏటికాయేడు పెరిగిపోతుందని వెల్లడించారు.

అక్టోబర్ 21న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా 94 రోజుల పాటు కొనసాగిందని అన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా నాట్లు వేసిన రైతుల వద్ద ధాన్యం ఉంటే ఈ నెల 24 వరకూ సేకరిస్తామని అన్నారు. రికార్డు స్థాయిలో 64.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని తెలిపారు. రైతులకు అందుబాటులోనే 7024 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు.

వీటి ద్వారా 13,570 కోట్ల విలువ గల 64.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 9 లక్షల 76వేల మంది రైతుల నుంచి సేకరించామన్నారు. ఓపీఎంఎస్ లో నమోదైన 12,700 కోట్లను చెల్లించామని మిగతావారికి సైతం వారం రోజుల్లోనే డబ్బులు అందజేస్తామన్నారు. ధాన్యం సేకరణకు 16 కోట్ల గన్నీలు వాడగా అదనంగా మరో ఐదున్నర కోట్ల గన్నీలు అందుబాటులో ఉంచామని తెలిపారు.

అత్యధికంగా నిజామాబాద్ లో 5.86 లక్షల మెట్రిక్ టన్నులు

ఈ వానాకాలంలో అత్యధికంగా నిజామాబాద్ లో 5.86 లక్షల మెట్రిక్ టన్నులు, కామారెడ్డిలో 4.75, నల్గొండలో 4.13, మెదక్ 3.95, జగిత్యాలలో 3.79 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని మంత్రి పేర్కొన్నారు. అత్యల్పంగా ఆదిలాబాద్ లో 2,264 మెట్రిక్ టన్నులు, మేడ్చల్‌లో 14,361, ఆసిఫాబాద్ లో 21,548, రంగారెడ్డి 22,164, గద్వాల్లో24181 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ఈ ధాన్యం సీఎంఆర్ ప్రక్రియ సైతం వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, జాయింట్ కమిషనర్ ఉషారాణి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జీఎం రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం

### - కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును సమీక్ష

హైదరాబాద్, జనవరి 23: కేంద్ర ప్రభుత్వం ద్వారా నగరాలలో మౌలిక సదుపాయాలు, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే పథకాల అమలు తీరును పరిశీలించేందుకు హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ వ్యవహారాల పై నియమించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నేడు హైదరాబాద్ లో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును సమీక్షించారు. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీ సభ్యులు గృహనిర్మాణం, స్వచ్ఛ భారత్, అమృత్, హెచ్.ఆర్.ఎం.ఏ, జలమండలి, వివిధ బ్యాంకు అధికారులతో సమీక్షించారు. పార్లమెంటరీ కమిటీ సభ్యులకు సి.ఎస్ శాంతి కుమారి, రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు, ప్రగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సి.ఎస్ వివరిస్తూ తెలంగాణలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. తద్వారా గణనీయంగా అటవీ విస్తీర్ణానికి దోహద పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రీనరీ గణనీయంగా పెరిగిందన్నారు. ఏడు శాతం అదనంగా పెరిగినట్లు, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించినట్లు సభ్యులకు శాంతి కుమారి వివరించారు.ఇంక్రిమెంటల్ గ్రీన్ కవరేజ్ కింద అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ కింద 177 అర్బన్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ లను ప్లాంటేషన్ చేపట్టి. 20 కోట్ల ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రం హరిత తెలంగాణగా మారిందన్నారు. అర్బన్ ఫారెస్ట్ పునరుద్ధరణ, స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ పెద్ద ఎత్తున అందిస్తున్నామని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు తీరుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో మున్సిపల్ శాఖ చేపడుతున్న పనులను మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్లమెంట్ కమిటీ సభ్యులకు వివరించారు. మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్టం ద్వారా అర్బన్ లోకల్ బాడీ సంఖ్య ను 68 నుండి 142 కు పెంచామని తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా సువిశాల రోడ్లు, ఎల్ఈడీ లైట్లు, వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్స్, స్టేడియంలు, గ్రీనరీ, ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ లు, అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్, స్మార్ట్ సిటీ గా వరంగల్, కరీంనగర్ తీర్చిదిద్దడం, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు బ్యాంకు లింకేజీ, డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు తదితర పథకాల పురోగతి ని వివరించారు. ప్రభుత్వ పక్కా ప్రణాళికతో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. సఫాయి కర్మచారి, స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు.మున్సిపల్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ... శానిటేషన్, ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్, వేస్ట్ మేనేజ్మెంట్, రీసైక్లింగ్ డంప్ యార్డ్, కంపోస్ట్ చర్యలను పెద్ద ఎత్తున చేపట్టామని, చెత్తతో సంపద సృష్టించే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.హైదరాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ మాట్లాడుతూ... కాంప్రహెన్సివ్ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ అనుసరించి ఆగస్టు నాటికి 100% సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను పూర్తి చేస్తామన్నారు. ప్రధానమంత్రి స్వనిధి కింద వీధి వ్యాపారులకు అందిస్తున్న రుణాలపై వివరాలను బ్యాంకర్లు వివరించారు.మెట్రో యం డి ఎన్ వి. ఎస్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మియాపూర్ వరకు జేబీఎస్ నుండి ఎంజీబీఎస్ వరకు, నాగోల్ టు రాయదుర్గం వరకు, ఎలివేటెడ్ మెట్రో నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో రైల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. మెట్రో రైల్ పొడిగింపు కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 254 కోట్లు మంజూరు చేయాలని కోరారు.పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ లాలన్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంజయ్ సింగ్, రామలింగం, సంజయ్ కుమార్ బండి, ఆరిఫ్, శ్రీరంగ అప్ప బార్ ని, బెన్ని బెన్హనన్, రామ్ చరణ్ బోహర, హిబ్బి హిడెన్, గౌతమ్ గంభీర్, జలీల్, శంకర్ లల్వాని, హేమమాలిని, మసూది , మోహన్ , పాటిల్, ప్రభాకర్ రెడ్డి అపరాజిత సరాగి, సత్యనారాయణ, సుధాకర్, సునీల్ కుమార్ ఠాకూర్, రాజ్యసభ సభ్యులు సుభాషిస్ చక్రబోర్తి, గిరి రాజన్, జిబి మాథర్ హిషం చందర్ జాగ్ర, కుమార్ కేట్కర్ లక్ష్మణ్, కవిత పాటీధర్ నిరంజన్ రెడ్డి కల్పనా సాని లు పాల్గొన్నారు.

## శివసేన పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నేతాజీజన్మదిన వేడుకలు

హైదరాబాద్ జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); శివసేన పార్టీ ఆద్వర్యం లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 126 వ జయంతి మరియు హిందూ సామ్రాట్ శ్రీ బాలసాహెబ్ ఠాక్రే గారి 97 వ జయంతి ఉత్సవాలు ఘనగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే భారతరత్న ప్రకటించాలని,అలాగే హిందూ సామ్రాట్ బాల్ ఠాక్రే జయంతి ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. జనవరి 23 ను గత ఏడు సంవత్సరాల నుంచి భారత ప్రధాని నరేంద్ర మోడీకి లెటర్ రాయడం జరుగుతుంది ఇరువురికి వెంటనే భారతదేశ ప్రకటించాలని శివసేన పరంగా మేము డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో గౌట్ గణేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు దయానంద్ రావు శ్రీధర్ వినోదకుమార్ గోవింద్ శ్రీనివాస్ మనోజ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద అత్యాధునిక సంగీత అకాడమి హైదరాబాద్ ప్రారంభం




హైదరాబాద్ జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్); భారత దేశంలోనే అతిపెద్ద సంగీత విద్యా వేదిక ముజిగల్, హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో తన అత్యాధునిక సంగీత అకాడమిని ప్రారంభించింది.మాదాపూర్ (హైదరాబాద్)లో ఉన్న ఈ అకాడమీ 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది మరియు సాటిలేని వాతావరణాన్ని కలిగి ఉంది, ఇది గాత్ర మరియు వాయిద్యంతో సహా సంగీతాన్ని నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైనది.

బహుళ బ్యాచ్‌లలో విస్తరించి ఉన్న 500 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యంతో, మాదాపూర్‌లోని మ్యూజిక్ అకాడమీ గిటార్, కీబోర్డ్ (పియానో), డ్రమ్స్‌తో పాటు పాశ్చాత్య, హిందుస్తానీ మరియు కర్ణాటక సంగీతంతో కూడిన గాత్ర సంగీతంలో పాఠాలను అందిస్తుంది. ప్రారంభ నెలలో, మ్యూజిక్ అకాడమీ ప్రారంభించిన తర్వాత, ముజిగల్ అన్ని నమోదులతో 1-నెల ఉచిత సంగీత విద్యను అందిస్తోంది.ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మరియు సంగీత వాయిద్యాల షాప్-ఫ్రంట్‌ను ఒకే ప్లాట్‌ఫారమ్‌లో విలీనం చేయడంతో మ్యూజిక్ లెర్నింగ్ మరియు టీచింగ్ ఎకో-సిస్టమ్‌లో 360-డిగ్రీల పరిష్కారాన్ని అందించడం ద్వారా ముజిగల్ యొక్క స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ అకాడమీ సంగీత విద్యలో బంగారు ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. అకాడమీని ప్రారంభించిన సందర్భంగా ముజిగల్ వ్యవస్థాపకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ, "అభ్యాసకులకు వారి స్వంత కమ్యూనిటీలో అత్యాధునిక లెర్నింగ్ సెంటర్‌ను యాక్సెస్ చేయడం ద్వారా సంగీత విద్యను ప్రజాస్వామ్యబద్ధం చేయాలనే మా లక్ష్యంతో ముజిగల్ అకాడమీ నిర్మిస్తోంది. ఇది సంగీతంలో ఒకరు ఆశించే అత్యుత్తమ అభ్యాస మరియు బోధన అనుభవాన్ని సూచిస్తుంది. ఇది భారతదేశంలోని విస్తృత శ్రేణి కోర్సులను అందిస్తుంది. నిపుణులైన సంగీత ఉపాధ్యాయులు బోధించే శాస్త్రీయ మరియు పాశ్చాత్య సంగీతం. వీటితో పాటు, నిర్మాణాత్మక పాఠ్యప్రణాళిక, ఆవర్తన మూల్యాంకనాలు, ధృవీకరణ, సౌకర్యవంతమైన ఫీజు చెల్లింపు ప్రణాళికలు, అధిక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మరియు సులువుగా యాక్సెస్, ఇది అభ్యాసకులకు కేంద్రీకృతమై ఉంటుంది.భారతదేశం, జూం, జఇ, ఆస్ట్రేలియా మరియు జంఇ అంతటా విస్తరించి ఉన్న 10,000 మంది విద్యార్థులతో, 300+ శిక్షణ పొందిన సంగీత ఉపాధ్యాయుల మద్దతుతో, ముజిగల్ విద్యార్థులు తమ అభిరుచి గల అభ్యాసకులు లేదా ట్రినిటీ గ్రేడ్ సర్టిఫికేషన్ సాధించాలనే ఆశతో వారి సంగీత ఆకాంక్షలను ప్రపంచవ్యాప్తంగా నెరవేర్చడంలో సహాయపడింది.

### చరిత్రలో నేటినిజం



కం॥ ప్రవిమలముగ నవిశళముగ
భవవారు డగు శివునికై తపమ్మొనరింపన్
"శివ బాలయోగి" సతతము
నవపథమున నిలచె ప్రజల నాల్కలపైనన్॥

( జనవరి 24 శివబాలయోగి జననం..)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# 'నేతాజీ' దేశభక్తి భారత యువతకు ఆదర్శం..!

**(23 జనవరి 'నేతాజీ సుభాస్‌చంద్ర బోస్ జన్మదినం–పరాక్రమ్ దివస్' సందర్భంగా)**

భరతజాతి ముద్దు బిడ్డ నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మదినోత్సవాలను 23 జనవరి 2021 నుంచి "పరాక్రమ్ దివస్"గా ఘనం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిర్ణయించడం హర్షదాయకం. నేతాజీ జయంతిని 'దేశ్ ప్రేమ్ దివస్'గా కూడా జరుపుకునే ఆనవాయితీ గతంలో ఉండేదని మనకు తెలుసు. 126వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నేతాజీ దేశభక్తి, ధైర్యసాహసాలు, అకుంఠిత దీక్ష, నిస్వార్థ పోరాట పటిమ, వలస పాలన వ్యతిరేక ఆవేశ పోరాట పటిమను నేటి ప్రజలకు, ముఖ్యంగా యువతకు ప్రేరణగా చూపాలని భావిస్తున్నది. సుభాష్ చంద్ర బోస్ జీవితానికి సంబంధించిన రహస్య పత్రాలను ప్రజల ముందు ఉంచాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 133 ఫైల్‌లను 2015 – 16లో బహిరంగ పరచడం జరిగింది. 2019లో అండమాన్‌లోని 3 ద్వీపాలకు నేతాజీ సుభాస్ చంద్ర బోస్ ద్వీపం, షహీద్ ద్వీపం, స్వరాజ్య ద్వీపమని నామకరణం కూడా చేయడం సమంజసంగా ఉంది.

## అత్యంత ప్రతిభాశాలి మన సుభాస్ చంద్ర బోస్:

23 జనవరి 1897న కటక్‌లో ప్రభావతి, జానకినాథ్ బోస్‌లకు జన్మించిన సుభాస్ చంద్ర బోస్ విద్యాభ్యాసం కటక్, కలకత్తా (బి.ఏ. ఫిలాసఫీ), లండన్ – కేంబ్రిడ్జ్ (బి.ఏ. మెంటల్ అండ్ మోరల్ సైన్స్)ల్లో కొనసాగింది. తండ్రి ప్రోద్బలంతో లండన్‌లో ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలు రాసి ఎంపికైన నేతాజీ బ్రిటీష్ ప్రభుత్వంలో పని చేయడం ఇష్టం లేక ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మనందరికీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. దేశభక్తిని ఒంటి నిండా నింపుకున్న సుభాస్ చంద్ర బోస్ వలస పాలనకు వ్యతిరేకంగా 2వ ప్రపంచయుద్ధ సమయంలో నాజీ జర్మనీ, జపాన్‌ల పక్షాన నిలిచి, వారి సహాయం తీసుకోవడం జరిగింది. భారత జవాన్లు ముద్దుగా 'నేతాజీ' అని పిలవడంతో తనకు అది బిరుదులా మారి, తన పేరులో కలిసి పోయింది. కలకత్తా మేయర్‌గా (1930 – 31) సేవలు అందించిన బోస్ జాతీయ యువజన కాంగ్రేస్ అధ్యక్షుడిగా, భారత జాతీయ కాంగ్రేస్ అధ్యక్షుడిగా (1938 – 39) పని చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఉద్యమ సంస్థలతో రహస్య సంబంధాలు కలిగి ఉన్నారనే కారణంగా అనేక సార్లు అరెస్టులు కూడా అయ్యారు. 1920 – 34ల మధ్య జరిగిన భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రతో కూడిన పుస్తకం 'ది ఇండియాన్ స్ట్రగుల్' అనబడే పుస్తకం రచించారు.

## భారత జాతీయ ఆర్మీ వ్యవస్థాపకులు:

మహాత్మాగాంధీతో విభేదించి కాంగ్రేస్ నుంచి బయటకు వచ్చి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి దాని ప్రథమ అధ్యక్షుడిగా (1939 – 41) బాధ్యతలు నిర్వహించారు. 1940లో బ్రిటీష్ ప్రభుత్వం గృహనిర్బంధం విధించిన వేళ తప్పించుకొని 1941లో జర్మనీ చేరారు. తన సహచరి ఎమిలీని వివాహమాడి కూతురికి జన్మనిచ్చారు. అడాల్ఫ్ హిట్లర్ సహాయంతో జపాన్‌కు చేరి 40,000 మంది భారతీయ యువకులతో కూడిన 'భారత జాతీయ ఆర్మీ' స్థాపించి శిక్షణను ఇచ్చారు. తన ఆర్మీతో కలిసి దేశ స్వాతంత్ర్యం కోసం 'జై హింద్' నినాదంతో సాయుధ పోరాటం చేయ సంకల్పించారు. 1944 – 45లో జరిగిన 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటీష్ ఇండియన్ ఆర్మీతో పోరాటంలో తన ఆర్మీలో సగం మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. రష్యాకు వెళ్లే ప్రయత్నంలో విమానం తైవాన్/తైపీ ప్రాంతంలో కూలిపోవడంతో 18 ఆగష్టు 1945న అనుమానాస్పద స్థితిలో తుది శ్వాస విడిచారు. కాని నేతాజీ అలా మరణించలేదని, తన మరణవార్త వెనుక కుట్రకోణం ఉందని గట్టిగా నమ్మేవారు కూడా ఉన్నారు. గాంధీ సమకాలీనుడైన బోస్ కొన్ని సందర్భాలలో గాంధీ చేపట్టిన ఉద్యమాల్లో పాల్గొంటూనే, మరికొన్ని సందర్భాలలో గట్టిగా విభేధించే వారు. గాంధీ చేపట్టిన అహింసాయుత పోరాటానికి విరుద్ధంగా బోస్ సాయుధ పోరుతో స్వాతంత్ర్యం సాధించాలని గట్టిగా కోరుకున్నారు.

నేటి యువశక్తిని దేశభక్తితో నింపడానికి నేతాజీ ఆదర్శ జీవితం దారి దీపం అవుతుందని నమ్ముదాం. 'మీరు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని నినదించిన నేతాజీ సుభాస్ చంద్ర బోస్ చేసిన త్యాగాలు అనన్యసామాన్యాలు, అసాధారణాలు, అనితరసాధ్యాలు, అనుసరణీయాలు. నేతాజీ జీవితం ప్రతి భారతీయ యువతీయువకులకు నిత్య ప్రేరణ ఇవ్వాలని కోరుకుందాం, 'జై హింద్' అంటూ మనసారా నినదిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## సర్వోన్నతన్యాయస్థానం తీర్పులను ప్రాంతీయ భాషల లో అందుబాటులోకి తీసుకురావాలి

న్యూఢిల్లీ, జనవరి 23:సుప్రీం కోర్టు తీర్పుల ను ప్రాంతీయ భాషల లో అందుబాటులోకి తీసుకు రావాలి అనేటటువంటి ఆలోచన ను భారతదేశం ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ శ్రీ డి.వై. చంద్రచూడ్ వ్యక్తం చేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

గౌరవనీయులైన సిజెఐ జస్టిస్ శ్రీ డి.వై. చంద్రచూడ్ ఇటీవల ఒక కార్యక్రమం లో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుల ను ప్రాంతీయ భాషల లో లభ్యం అయ్యేటట్లుగా చేసే దిశ లో కృషి చేయవలసిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. దీనికోసం సాంకేతిక విజ్ఞ?నాన్ని ఉపయోగించుకోవాలి అని కూడా ఆయన సూచన చేశారు. ఇది ఒక మెచ్చదగినటువంటి ఆలోచన. ఇది ఆచరణ లోకి వస్తే చాలా మంది ప్రజల కు మరీ ముఖ్యం గా యువజనుల కు సహాయకారి గా ఉంటుంది." అని పేర్కొన్నారు.

"భారతదేశం లో అనేక భాష లు ఉన్నాయి. ఆ భాష లు మన సాంస్కృతిక చైతన్యాన్ని బలోపేతం చేస్తున్నాయి. భారతీయ భాషల ను ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రయాసల ను చేపడుతోంది. ఆ ప్రయాసల లో ఇంజినీయరింగ్ మరియు వైద్యం వంటి సబ్జెక్టుల ను ఎవరైనా వారి యొక్క మా తృ భాష లో చదువుకొనే ఐచ్ఛికాన్ని ఇవ్వడం కూడా ఒకటి గా ఉంది."

## ఢిల్లీలో ఒక్కసారిగా పడిపోయిన వాయు నాణ్యత.. త్వరితగతిన మెరుగు పడే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 23:ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాణాలు (ఏక్యూఐ) ఒక్కసారిగా, ఊహించని విధంగా గత రాత్రి నుంచి పడిపోయాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. ఈ రోజు ఢిల్లీలో ఏక్యూఐ 407 గా నమోదయింది. ఈ రోజు నాలుగు గంటలకు విడుదల చేసిన బులిటెన్ లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. నిన్న నమోదైన ఏక్యూఐ(294) తో పోల్చి చూస్తే ఇది 113 పాయింట్లు అధికంగా ఉంది. సరాసరి ఏక్యూఐ పెరుగుదల చూపించడంతో దేశ రాజధాని దాని పరిసర ప్రాంతాల వాయు నాణ్యత నిర్వహణ అంశంపై గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌పి) కింద చర్యలను ఏర్పాటైన కమిషన్ (సిఎక్యూఎం) అత్యవసరంగా సమావేశమై పరిస్థితిని సమీక్షించింది.

గత 24 గంటల్లో రాజధాని, దాని పరిసర ప్రాంతాలలో ప్రమాణాలు అనూహ్యంగా, గణనీయంగా క్షీణించడంతో ఏక్యూఐ పెరిగిందని గుర్తించారు. అయితే, ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉందని సమావేశం గుర్తించింది. ఈ రోజు రాత్రి ఏక్యూఐ " తీవ్ర స్థాయి" నుంచి " అతి తక్కువ స్థాయి" కి చేరుకునే అవకాశం ఉంది.

ఐఎండీ/ ఐఐటీఎం అందించిన నివేదికల ప్రకారం ఢిల్లీలో వాయు నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుంది. ఏక్యూఐ ఇప్పటికే తగ్గుదల నమోదు అవుతోంది. ఏక్యూఐ స్థాయి " తక్కువ" నుంచి "అతి తక్కువ" స్థాయి మధ్య నమోదయ్యే అవకాశం ఉంది.

పరిస్థితిని సమీక్షించిన కమిటీ కాలుష్య నియంత్రణ, వాయు నాణ్యత కోసం అమలు చేస్తున్న స్థాయి–ఎ, స్థాయి–ఎఎ కింద అమలు చేస్తున్న చర్యలు కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుత పరిస్థితిలో స్థాయి–ఎఎఎ కింది చర్యలు అవసరం లేదని సమావేశం అభిప్రాయపడింది.

ఈ సమయంలో కాలుష్య నియంత్రణ కోసం జిఆర్‌పి కింద చర్యలు అమలు చేసేందుకు ఏర్పాటైన వివిధ సంస్థలతో సహా దేశ రాజధాని, డిపిసీసీ కాలుష్య నియంత్రణ బోర్డులు గాలి క్షీణతను నివారించడానికి మొత్తం రాజధాని ప్రాంతంలో స్థాయి –ఎ, స్థాయి –ఎఎ కింద కాలుష్య నియంత్రణ , ఉపశమన చర్యలు అమలు చేయాలని సమావేశం ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్న సబ్ కమిటీ, పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకుంది. తాజా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కమిటీ తీసుకున్న నిర్ణయాలు ఇ-జీనఎ.నితిఇ.తిని లో అందుబాటులో ఉన్నాయి.

## యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి : కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్



అమరావతి: జనవరి 23:నేటి యువత ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం కర్నూల్ నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు కర్నూల్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి దేవాన్స చౌహాన్ కి తన స్వగృహం నందు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

## డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్/ ఇన్స్ పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ యొక్క అఖిల భారతీయ సమ్మేళనం

న్యూఢిల్లీ, జనవరి 23:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 21 వ మరియు 22 వ తేదీల లో న్యూ ఢిల్లీ లో ఏర్పాటైన డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్/ ఇన్స్ పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ యొక్క అఖిల భారతీయ సమ్మేళనం లో పాలుపంచుకొన్నారు.

పోలీసు బలగాల ను మరింత స్పందనశీలమైనవి గా తీర్చిదిద్దాలని మరి కొత్త గా ఉనికి లోకి వస్తున్నటువంటి సాంకేతిక విజ్ఞ?నాల లో వారికి శిక్షణ ను ఇవ్వాల ని ప్రధాన మంత్రి సూచనలు చేశారు. ఏజెన్సీల మధ్య ఇబ్బంది లేకుండా డేటా ఆదాన ప్రదానం జరిగేలా చూడడానికి గాను నేశనల్ డేటా గవర్నెన్స్ ఫ్రేం వర్క్ అనేది చాలా ముఖ్యం అని ఆయన స్పష్టంచేశారు. బయోమెట్రిక్స్ వంటి సాంకేతిక పరిష్కార మార్గాల ను మనం మరింత గా వినయోగించుకొంటూ ఉండాలి, మరో పక్క కాలి నడకన గస్తీ కాయడం మొదలైన సాంప్రదాయక పోలీసింగ్ యంత్రాంగాల ను ఇంకా అధికం గా పటిష్ఠ పరచుకోవలసిన అవసరం కూడా ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. నేర సంబంధి చట్టాల లో వ్యవహార దూరమైనటువంటి చట్టాల ను కొట్టివేయాలని, రాష్ట్రాల మధ్య పోలీసు సంస్థల కు ప్రమాణాల ను నెలకొలాలని ఆయన సిఫారసు చేశారు. కారాగార నిర్వహణ ను మెరుగుపరచడం కోసం జైలు సంస్కరణల తీసుకు రావాలని ఆయన సూచించారు. అధికారులు తరచు గా సందర్శనల ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సరిహద్దు ప్రాంతాల లో సురక్ష తో పాటు గా కోస్తా తీర ప్రాంతాల లో సురక్ష ను బలపరచడం అనే అంశాన్ని గురించి కూడా ఆయన చర్చించారు.

సామర్థ్యాల ను వినియోగించుకోవడం మరియు ఉత్తమ అభ్యాసాల ను పరస్పరం ఆచరిస్తుండడం కోసం రాష్ట్రాల పోలీసు మరియు కేంద్రీయ సంస్థల మధ్య సహకారం పెంపొందాలి అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. ఎప్పటికప్పుడు ఎదురవుతూ ఉన్న సవాళ్ల ను గురించి మరియు తమ తమ జట్టుల మధ్య తరచు విధవిధాలు గా అనుసరిస్తున్నటువంటి ఉత్తమ అభ్యాసాల ను గురించి చర్చించుకోవడం కోసం డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్/ ఇన్స్ పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (డిజిఎస్ పి/ ఐజిఎస్ పి) సమ్మేళనం వంటి వాటినే రాష్ట్రం/జిల్లా స్థాయిల లో సైతం నిర్వహించడాన్ని గురించి పరిశీలించండి అని ఆయన సూచన చేశారు.

విశిష్ట సేవల కు గాను పోలీసు పతకాల ను ప్రధాన మంత్రి ప్రదానం చేసిన తరువాత సమ్మేళనం ముగిసింది.

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం లో ఎదురయ్యే సవాళ్లు,చొరబాటుల ను అడ్డుకోవడం మరియు సైబర్ సెక్యూరిటి లు సహా పోలీసింగ్ కు , ఇంకా జాతీయ భద్రత కు సంబంధించిన వివిధ అంశాల ను సమ్మేళనం లో సమీక్షించడమైంది. కేంద్ర హోం మంత్రి, హోం శాఖ సహాయ మంత్రులు, జాతీయ భద్రత సలహాదారు, కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్/ ఇన్స్ పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (డిజిఎస్ పి/ఐజిఎస్ పి), ఇంకా కేంద్రీయ పోలీసు సంస్థల/ కేంద్రీయ సాయుధ పోలీసు బలగాల అధిపతులు ఈ సమ్మేళనం లో పాల్గొన్నారు. వీరు కాకుండా రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వేరు వేరు స్థాయిల కు చెందిన దాదాపు గా 600 మంది అధికారులు సైతం వర్చువల్ విధానం ద్వారా ఈ సమ్మేళనం లో పాలుపంచుకొన్నారు.

## 'ఎన్నికల సమగ్రత' కోహోర్ట్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, జనవరి 23:2023ప్రారంభించనున్నారు. ముగింపు జనవరి 23–24 తేదీల్లో, 'సాంకేతికతకార్యక్రమానికి భారత ఎన్నికల వినియోగం ఎ ఎన్నికల సమగ్రత' అనేకమిషనర్ శ్రీ అనుప్ చంద్ర పాండే అంశంపై 2వ అంతర్జాతీయ సదస్సునుఅధ్యక్షత వహిస్తారు. మొదటి సాంకేతిక భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)సమావేశానికి భారత ఎన్నికల న్యూఢిల్లీలో నిర్వహిస్తోంది. 'ఎన్నికలకమిషనర్ శ్రీ అరుణ్ గోయెల్ అధ్యక్షత సమగ్రత' కోహోర్ట్‌కు ఈసీఐ అధ్యక్షతవహిస్తారు. కోహోర్ట్‌కు సహాధ్యక్షులుగా వహిస్తోంది. డిసెంబర్ 2021లోవ్యవహరించడానికి గ్రీస్, మారిషస్, జరిగిన 'ప్రజాస్వామ్య సదస్సు'కుఐఎఫ్ఈఎస్‌ను భారత ఎన్నికల కొనసాగింపుగా ఈ కోహోర్ట్ ఏర్పాటసంఘం ఆహ్వానించింది. ప్రపంచంది. 'ఎన్నికల నిర్వహణ సంస్థల పాద్రేశాల ఎన్నికల నిర్వహణ సంఘాలు, త, ముసాయిదా, సామర్థ్యం' అనే అంప్రభుత్వ నేతలతో పాటు ఇంటర్నేషనల్ శంపై 2022 అక్టోబర్ 31 –ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్, నవంబర్ 01 తేదీల్లో న్యూఢిల్లీలోఇంటర్నేషనల్ ఐడియాను కూడా ఈ కోహోర్ట్ మొదటి అంతర్జాతీయసదస్సుకు ఈసీఐ ఆహ్వానించింది. సమావేశం జరిగింది. 11 దేశాలకు అంగోలా, అర్జెంటీనా, అర్మేనియా, చెందిన ఎన్నికల నిర్వహణ సంస్థలఆస్ట్రేలియా, చిలీ, క్రొయేషియా, (ఈఎంబీ) నుంచి 50 మంది ప్రతిడొమినికా, ఫిజి, జార్జియా, ఇండోనేషి నిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. యా, కిరిబాటి, మారిషస్, నేపాల్, రెండు రోజుల అంతర్జాతీయపరాగ్వే, పెరూ, ఫిలిప్పీన్స్, సురినామ్ సదస్సును భారత ప్రధాన ఎన్నికలతో సహా 17 దేశాలు/ఈఎంబీల నుంచి కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్43 మంది ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థలైన ఐఎఫ్ఈఎస్, ఇంటర్నేషనల్ ఐడియా నుంచి ఆరుగురు ఈ సదస్సులో పాల్గొంటారు. న్యూఢిల్లీలో ఉన్న అనేక విదేశీ మిషన్ల ప్రతినిధులు కూడా సదస్సుకు హాజరుకానున్నారు.

2021 డిసెంబర్‌లో అమెరికా అధ్యక్షుడు ప్రారంభించి, ఆతిథ్యం ఇచ్చిన ఒక కార్యక్రమం 'సమ్మిట్ ఫర్ డెమోక్రసీ'. డిసెంబర్ 9, 2021న జరిగిన లీడర్స్ ప్లీనరీ కార్యక్రమంలో భారత ప్రధాని ప్రసంగించారు. ఈ సదస్సు తర్వాత, ప్రజాస్వామ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు, సమావేశాలతో కూడిన "కార్యాచరణ సంవత్సరం"ను ప్రతిపాదించారు. కార్యాచరణ సంవత్సరంలో భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి 'ఫోకల్ గ్రూప్స్', 'డెమోక్రసీ కోహోర్ట్స్' పేరిట రెండు వేదికలను కూడా ఈ సదస్సు ఏర్పాటు చేసింది. 2వ 'సమ్మిట్ ఫర్ డెమోక్రసీ' 2023 మార్చి 29–30 తేదీల మధ్య జరగనుంది. కోస్టారికా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, నెదర్లాండ్స్, జాంబియా, అమెరికా ప్రభుత్వాలు సహ–ఆతిథ్య దేశాలుగా ఈ సదస్సును నిర్వహిసాయి.

'సమ్మిట్ ఫర్ డెమోక్రసీ' కార్యాచరణ సంవత్సరంలో భాగంగా, తన వద్ద ఉన్న సమాచారం, సాంకేతిక నైపుణ్యం, అనుభవాలను ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పంచుకోవడానికి ఈసీఐ ద్వారా 'డెమోక్రసీ కోహోర్ట్ ఆన్ ఎలక్షన్ ఇంటెగ్రిటీ' సదస్సుకు భారతదేశం నాయకత్వం వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ సంస్థలకు (ఈఎంబిలు) శిక్షణ, సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలను అందించాలని, ఇతర ఈఎంబీల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక సలహాలను అందించాలని అధ్యక్ష స్థానంలో ఉన్న భారత ఎన్నికల సంఘం ప్రతిపాదించింది

## కళ్యాణ లక్ష్మి పేదలకు వరం : ఎమ్మెల్యే అరూరి రమేష్



వరంగల్, జనవరి 23:కళ్యాణ లక్ష్మి పేదలకు వరం అని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలానికి చెందిన 65మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 65లక్షల 07వేల 540 రూపాయల విలువ గల చెక్కులను, అలాగే 25మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 7లక్షా 77వేల 500రూపాయల చెక్కులను మొత్తం 72లక్షల 85వేల 040రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. మడికొండలోని రాజరాజేశ్వరి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, ఆవాల రాధిక రెడ్డి, మునిగాల సరోజన, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు కంకణాల సంపత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి విశాఖలో చతుర్వేద హవనం

తిరుపతి, జనవరి 23 (నేటినిజం ప్రతినిధి): : టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 27 నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నంలోని పెందుర్తిలో గల శ్రీశారదా పీఠంలో చతుర్వేద హవనం జరుగనుంది. శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర మహాస్వామివారు, ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులతో లోక కల్యాణం కోసం 5 రోజుల పాటు ఈ చతుర్వేద హవనం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో 32 మంది వేద పండితులు, శాస్త్ర పండితులు పాల్గొంటారు. జనవరి 31న పూర్ణాహుతితో చతుర్వేద హవనం ముగుస్తుంది. ఈ హవనంలో పాల్గొనే భక్తులకు సుఖశాంతులు, ధనధాన్యాలు, దీర్ఘాయుష్షు చేకూరుతాయని పండితులు తెలిపారు.

### ఏర్పాట్లను పరిశీలించిన జేఈఓ శ్రీమతి సదా భార్గవి

టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి విశాఖ శారదా పీఠంలో స్వరూపానందేంద్ర మహాస్వామివారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం చతుర్వేద హవనం ఏర్పాట్లను పరిశీలించారు.

యజ్ఞ వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, భక్తుల కోసం చేపడుతున్న ఇతర ఇంజనీరింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## కంటి వైద్య శిబిరాలను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్.



ములుగు , జనవరి 23 (నేటినిజం ప్రతినిధి): , గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు సందర్శించి పర్యవేక్షించారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన మంత్రి డాక్టర్లను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు మంత్రి

అంతకుముందు శిబిరం వద్దకు వచ్చిన జనంతో మంత్రి మాట్లాడారు. వారి యోగ క్షేమాలతో పాటు, శిబిరం వద్ద ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

కండ్లద్దాలు రాసిన వారికి మంత్రి స్వయంగా అద్దాలను వారి కండ్లకు తొడిగారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ గారు మాట్లాడుతూ. గౌరవ సీఎం కేసీఆర్ గారు నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం అని మంత్రి సత్యవతి రాథోడ్ గారు అన్నారు. రాష్ట్రంలోని అంధత్వాన్ని నిర్మూలించడానికి గౌరవ సీఎం కేసీఆర్ గారు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ హాస్పిటల్స్ లో నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. ప్రజల యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకునే ప్రతి క్లస్టర్‌లో కంటి వెలుగు క్యాంపును ఏర్పాటు చేసి మందులు, నాణ్యత కలిగిన అద్దాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వైద్యులు కూడా ఓపికతో ప్రతి వ్యక్తికి పరీక్ష చేసి మందులు, అద్దాలు అందజేయాలని సూచించారు.

అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్, ఇతర అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పై వనదేవతల దీవెనలు ఉండాలి : మంత్రి సత్యవతి రాథోడ్



ములుగు , జనవరి 23 (నేటినిజం ప్రతినిధి): మేడారం సమ్మక్క–సారలమ్మ వనదేవతలను సోమవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు దర్శించుకున్నారు.

ఆలయ పూజారులు డోలు వాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులు శాలువతో మంత్రిని సన్మానించారు. పసుపు, కుంకుమ తల్లులకు సమర్పించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబ సభ్యుల పేర్లమీద మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, గౌరవ సీఎం కేసీఆర్ పై నిరంతరం అమ్మవారి దీవెనలు ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్, ఇతర అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ భద్రతలో ఎక్కడా రాజీపడటం లేదు.. ఈవో ధర్మారెడ్డి

తిరుపతి, జనవరి 23 (నేటినిజం ప్రతినిధి): టీటీడీ భద్రతలో ఎక్కడా రాజీపడటం లేదని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అన్నారు. శ్రీవారి ఆలయ సమీపంలో డ్రోన్ వీడియోపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పందించారు. తిరుమలలో డ్రోన్ సర్వేకు హెూఅఒకు అనుమతి ఇచ్చిందనడం అవాస్తవమన్నారు. అన్నదానం నుండి డంపింగ్ యార్డు వరకు మాత్రమే సర్వేకు అనుమతిచ్చామని తెలిపారు. త్వరలోనే యాంటి డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తున్నామని తెలిపారు. వైరల్ అయిన వీడియోలు ఫేక్ వీడియోలా లేక నిజమైనవా అని తేలాల్సి ఉందన్నారు.

# బెంగుళూరులో చిరు ధాన్యాలు మరియు సహజ ఆహార ఉత్పత్తులపై అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 23:బెంగుళూరులో చిరు ధాన్యాలు మరియు సహజ ఆహార ఉత్పత్తులపై అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను సందర్శించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్‌దే శంలోని చిన్న సన్నకారు రైతుల పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చాలా సహానుభూతి తో వ్యవహరిస్తున్నారని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు. శ్రీ మోదీ దూరదృష్టితో ఐక్యరాజ్యసమితిలో చిరుధాన్యాల సమస్యను లేవనెత్తారు, అక్కడ 72 దేశాల మద్దతుతో భారత ప్రభుత్వ తీర్మానం ఆమోదించబడింది మరియు ఐక్యరాజ్యసమితి ప్రకటన ప్రకారం, ఇప్పుడు భారతదేశం నాయకత్వంలో 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్స రంగా జరుపుకుంటున్నారు. దీని వెనుక, చిరుధాన్యాల ఉత్పత్తి మరియు ఉత్పాదకత, ప్రాసెసింగ్ మరియు ఎగుమతులు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ఇది చివరికి దేశ రైతులకు సహాయపడుతుంది.

చిరుధాన్యాల మరియు సహజ ఆహార ఉత్పత్తులపై జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శ్రీ తోమర్ ఈరోజు బెంగళూరులో మాట్లాడారు. చిరుధాన్యాల పంటలను తక్కువ నీటితో పండించవచ్చని శ్రీ తోమర్ చెప్పారు. చిరుధాన్యాలు కూడా రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయి. దేశంలో చిరుధాన్యాలు ఉత్పత్తి మరియు వినియోగం పెరగడంతో, దాని ఎగుమతి కూడా పెరుగుతుంది, ఇది పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. చిరుధాన్యాల ఉత్పత్తి మరియు వినియోగాన్ని పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా రూ. 201 కోట్ల రూపాయ విలువైన అవగాహన ఒప్పందం పై సంతకాలు చేయటం ఒక ముఖ్యమైన మైలురాయి. రాష్ట్రంలోని రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా కొనియాడారు.

రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వారి సంక్షేమం కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ముఖ్యమైన పథకాలను అమలు చేస్తున్నాయని శ్రీ తోమర్ చెప్పారు. రైతులకు వార్షిక ఆదాయ సాయంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీ ఎం-కిసాన్) పథకం ద్వారా రూ. 6,000. అంతేకాకుండా, కర్ణాటకలోని రైతులకు అదనపు వార్షిక ఆదాయ మద్దతుగా ఒక్కొక్కరికి రూ. 4,000 అందిస్తున్నాయి . అత్యధికంగా ఉన్న చిన్న రైతుల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో, ప్రధాన మంత్రి శ్రీ మోదీ దేశంలో 10,000 కొత్త రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఈఖూ) ను ప్రారంభించారు, దీని కోసం భారత ప్రభుత్వం రూ. 6,865 కోట్లు ఖర్చు చేసింది. దేశవ్యాప్తంగా అలాగే కర్ణాటకలో కొత్త ఎఫ్‌పిఓల ఏర్పాటులో ఉత్సాహభరితమైన సహకారాన్ని ఆయన అభినందించారు. శ్రీ తోమర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని పురోగమింపజేసి రైతులు అభివృద్ధి చెందేందుకు కేంద్రం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.

ఈ సందర్భంగా శ్రీ తోమర్ వివిధ రంగాలకు అవార్డులను ప్రదానం చేశారు.కేంద్ర రసాయనాలు మరియూ ఎరువులు మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా, ఉత్తరప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ సూర్య ప్రతాప్ సింగ్ షాహి మరియు రాష్ట్ర ఉద్యానవన శాఖ మంత్రి శ్రీ దినేష్ ప్రతాప్ సింగ్, కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బి.సి. పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరు కేటగిరీలలో అసాధారణ విజయాలు సాధించిన 11 మంది పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2023ని ప్రదానం

న్యూఢిల్లీ, జనవరి 23:భారత రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము రేపు అంటే 23 జనవరి 2023న విజ్ఞాన్ భవన్‌లో జరిగే అవార్డు వేడుకలో 11 మంది అసాధారణమైన పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం, 2023ని ప్రదానం చేస్తారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 24 జనవరి 2023న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార గ్రహీతలతో సంభాషించనున్నారు.

మహిళా శిశు అభివృద్ధి మంత్రి శ్రీమతి. స్మృతి జుబిన్ ఇరానీ జనవరి 24,2023 న సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ సమక్షంలో వారి వారి కేటగిరీలలో వారి శ్రేష్టమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన పిల్లలతో సంభాషిస్తారు వారిని అభినందిస్తారు.

భారత ప్రభుత్వం వారి అసాధారణ విజయాలకు శ్రేష్టమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డును అందజేస్తుంది. 5 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వారు కళ, సంస్కృతి, శౌర్యం, నూతన ఆవిష్కరణ, పాండిత్యం, సామాజిక సేవ మరియు క్రీడలు వంటి ఆరు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డులు అందజేయబడతాయి. ఇవి జాతీయ గుర్తింపుకు అర్హమైనవి. పీ ఎం ఆర్ బీ పీ అవార్డు పొందిన ప్రతి ఒక్కరికి పతకం, రూ. 1 లక్ష నగదు బహుమతి మరియు సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది.

ఈ సంవత్సరం దేశంలోని అన్ని ప్రాంతాల నుండి కళ మరియు సంస్కృతి (4), శౌర్యం (1), నూతన ఆవిష్కరణ (2), సామాజిక సేవ (1), మరియు క్రీడలు (3) వంటి అంశాల నుంచి ఎంపిక చేయబడిన 11 మంది పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం ప్రదానం చేస్తారు.

# బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గొప్ప నాయకుడు నేతాజీ... పెదగాని సోమయ్య,



మహబూబాబాద్, జనవరి 23(నేటినిజం ప్రతినిధి): తొర్రూరు మండలంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, మరియు బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి ధామోధర్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశ భక్తుడిని కొనియాడారు. భరతమాత విముక్తి కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసి ఛలో డిల్లీ పిలుపు ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తి నేతాజీ అని తెలిపారు. బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గొప్ప నాయకుడు నేతాజీ అని తెలిపారు. హిట్లర్ లాంటి నియంత ను తన చతురత తో మెప్పించి భరత మాత విముక్తి పోరు లో ముందుండి పోరాటం చేసిన గొప్ప నేత నేతాజీ అని తెలిపారు. నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని పిలుపు ఇచ్చి యువతలో దేశ భక్తిని పురిగొల్పాడని తెలిపారు. ప్రపంచంలో జయంతిలు తప్ప వర్ధంతి లేని గొప్ప వ్యక్తి నేతాజీ అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమదివాస్ పేరు మీద అధికారికంగా ఉత్సవాలను నిర్వహించడం తో పాటు గా పార్లమెంట్ స్ట్రీట్ లో నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళి అర్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరుపాటి రాం మోహన్ రెడ్డి, పూసాల శ్రీమాన్, అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య ,గడ్డల శేఖర్,గట్ల భరత్,భీష్మారెడ్డి, నూకల నవీన్,శ్రీకాంత్,సి హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సవాళ్లను పరిష్కరించడానికి సుశిక్షితులైన సివిల్ సర్వెంట్ల సమూహాన్ని సృష్టించడానికి ఎన్ సి జి జి కృషి




న్యూఢిల్లీ, జనవరి 23:భారత ప్రభుత్వ అత్యున్నత స్థాయి స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్ సి జి జి) కొత్త ఉత్సాహంతో, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ ,సబ్ కా ప్రయాస్ అనే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనికతకు అనుగుణంగా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. వాటి స్థాయిని పెంచుతోంది.

బంగ్లాదేశ్, మాల్దీవులు, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోసం 2023 జనవరి 9 నుంచి 20 వరకు రెండు వారాల పాటు సామర్థ్య పెంపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ (56వ బ్యాచ్) నుంచి 39 మంది సివిల్ సర్వెంట్లు, మాల్దీవుల నుంచి 26 మంది సివిల్ సర్వెంట్లు (20వ బ్యాచ్), అరుణాచల్ ప్రదేశ్ (మొదటి బ్యాచ్) నుంచి 22 మంది సివిల్ సర్వెంట్లు పాల్గొన్నారు.

అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన అధికారులకు ముస్సోరీ, న్యూఢిల్లీల్లో ఎన్ సీజీజీలో శిక్షణ ఇచ్చారు. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఆదేశాల ప్రకారం ఈశాన్య ,సరిహద్దు రాష్ట్రాల్లో పాలన ,ప్రజా సేవను మరింత మెరుగుపరచడానికి ఇది దోహద పడుతుంది. అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన 500 మంది అధికారులకు వచ్చే ఐదేళ్లలో శిక్షణ ఇచ్చేందుకు 2022లో

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'పొరుగువారికి ముందు ప్రాధాన్యం ' విధానం స్ఫూర్తి కి అనుగుణంగా భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో పొరుగు దేశాలకు వారి పౌర సేవకుల సామర్థ్యాలను పెంపొందించడంలో ఎన్ సి జి జి సహాయపడుతోంది. ఎన్ సి జి జి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సుపరిపాలన ,పారదర్శక పాలన సంబంధిత వివిధ అంశాలపై దృష్టి సారించే సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోంది.

మూడు దేశాలకు చెందిన వారి మధ్య మేధోపరమైన సంప్రదింపులు, చర్చలకు వీలుగా తొలిసారిగా సంయుక్తంగా సెషన్లు నిర్వహించారు. రెండు వారాల సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని ఎన్సిజిజి బృందం శాస్త్రీయంగా రూపొందించింది. విస్తృత సమాచారం, విజ్ఞానం, కొత్త ఆలోచనలు, పౌర-కేంద్రీకృత పాలనను ప్రోత్సహించే ఉత్తమ పద్ధతుల మార్పిడిని ఇది కలిగి ఉంది. ఆయా దేశాల అవసరాన్ని బట్టి, భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి ప్రతి శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన సెషన్లను ఎన్సీజీజీ అధ్యాపకులు రూపొందించారు.

ఆయా దేశాలు/ రాష్ట్రాల్లో విధానాలు, అమలు మధ్య అంతరాలను పూడ్చడానికి అంకితభావంతో కృషి చేయడంలో ప్రభుత్వోద్యోగులకు ఈ సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమం సహాయపడుతుంది.

బంగ్లాదేశ్, మాల్దీవులు , అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర సివిల్ సర్వెంట్ల కోసం రెండు వారాల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో, సివిల్ సర్వెంట్లు ఈ-గవర్నెన్స్, భారతదేశ విజన్ ఏ 2047 - సివిల్ సర్వెంట్ల పాత్ర, వికేంద్రీకృత మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డిజిటల్ ఇండియా, అరుణాచల్ ప్రదేశ్ లో విద్యుత్ రంగంఅవకాశాలు,సవాళ్లు, 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు విధానం వంటి వివిధ అంశాలపై డొమైన్ నిపుణులతో సంభాషించారు. భారతదేశంలో ఆరోగ్య పాలన, వాతావరణ మార్పు ,జీవవైవిధ్యంపై దాని ప్రభావం - విధానాలు ,ప్రపంచ పద్ధతులు, అవినీతి వ్యతిరేక పద్ధతులు, ఎల్ఐఎఫ్ఇ, సర్క్యులర్ ఎకానమీ మొదలైనవి చర్చించిన ఇతర ముఖ్యమైన అంశాలు.

జనవరి 20న జరిగిన ముగింపు సమావేశంలో సీబీఐ డైరెక్టర్ ఎస్ కె జైస్వాల్ పాల్గొన్నారు. తన ముగింపు ప్రసంగంలో, భారతదేశంలో అవినీతికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాత్మక, బహుముఖ చర్యలను ఆయన వివరించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విరివిగా వినియోగించుకోవడం, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం చేపట్టిన అనేక నియంత్రణ చర్యలు భారీ విజయం సాధించాయని వివరించారు. పారదర్శకత, జవాబుదారీతనం, పౌరుల కేంద్రీకరణ నేటి పాలనలో ప్రామాణికాలుగా మారాయని అన్నారు. మాల్దీవులు, బంగ్లాదేశ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల సివిల్ సర్వెంట్ల కోసం ఇంత అర్థవంతమైన కార్యక్రమాన్ని అందించినందుకు డిజి శ్రీ భరత్ లాల్ ను, ఆయన బృందాన్ని అభినందించారు.

ప్రభుత్వ పాత్ర, ప్రజాసేవల భవిష్యత్తు నిరంతరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, ప్రభుత్వోద్యోగుల పాత్ర కూడా అభివృద్ధి చెందుతోంది. అన్ని సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ఎన్సిజిజి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడే సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందిస్తోంది.

డిజి శ్రీ భరత్ లాల్ తన ప్రసంగంలో, శిక్షణ తీసుకున్న వారు తమ పౌరుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తాము నేర్చుకున్న దానిని కార్యాచరణ ప్రణాళిక రూపంలోకి మార్చి అమలు చేయాలని సలహా ఇచ్చారు. ఎన్ సి జి జి రూపొందించిన సామర్థ్య పెంపు పెంపొందించే కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన 'పొరుగుదేశాలకు ప్రథమం' విధానానికి అనుగుణంగా ఉన్నాయని, 'వసుధైక కుటుంబం' స్ఫూర్తిని నిలబెట్టాయని ఆయన ఉద్ఘాటించారు. పౌరులు తమ పూర్తి సామర్థ్యాన్ని గ్రహించే వాతావరణాన్ని సృష్టించాలని, ఎవరినీ విస్మరించవద్దని ఆయన కోరారు. నేటి భారతదేశంలో అన్ని కార్యక్రమాలు పథకాలు సమ్మిళిత రూపంలో ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాయి. నిరుపేదల అవసరాన్ని ప్రభుత్వం పారదర్శకంగా, ఎవరినీ విస్మరించకుండా పరిష్కరిస్తోంది.

అవినీతి నిరోధక వ్యూహంపై జరిగిన సెషన్ లో చివరి రోజు సీబీఐ స్పెషల్ డైరెక్టర్ ప్రవీణ్ సిన్హా, జాయింట్ డైరెక్టర్ అనురాగ్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ కార్యదర్శి పి.డేనియల్, ఇతర అధికారులతో కలిసి అవినీతిని రూపుమాపడానికి, సుపరిపాలన అందించడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సెషన్స్ నిర్వహించారు.

చివరి రోజు అవినీతి నిరోధక వ్యూహంపై జరిగిన సెషన్ లో సీబీఐ స్పెషల్ డైరెక్టర్ ప్రవీణ్ సిన్హా, జాయింట్ డైరెక్టర్ అనురాగ్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ కార్యదర్శి పి.డేనియల్, ఇతర అధికారులతో కలిసి అవినీతిని రూపుమాపడానికి, సుపరిపాలన అందించడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సెషన్స్ నిర్వహించారు.

కోర్సు కోఆర్డినేటర్లు డాక్టర్ ఏపీ సింగ్ (మాల్దీవులు), డాక్టర్ బీఎస్ బిష్ట్ (అరుణాచల్ ప్రదేశ్), డాక్టర్ ముఖేష్ భండారీ (బంగ్లాదేశ్) ల అలుపెరగని కృషితో జరిగిన ఈ వారాల హై ఇంటెన్సిటీ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ కు మొత్తం ఎన్ సి జీ జీ బృందం సహకరించింది.

భారతదేశంతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో సుపరిపాలన, విధాన సంస్కరణలు, ప్రభుత్వోద్యోగుల శిక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడంపై పనిచేయడానికి భారత ప్రభుత్వం 2014 లో దేశంలో అత్యున్నత స్థాయి సంస్థగా నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ను ఏర్పాటు చేసింది. ఇది ప్రభుత్వ థింక్ ట్యాంక్ గా కూడా పనిచేస్తుంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో ఎన్సీజీజీ ఇంతవరకు బంగ్లాదేశ్, కెన్యా, టాంజానియా, ట్యునీషియా, సీషెల్స్, గాంబియా, మాల్దీవులు, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, లావోస్, వియత్నాం, భూటాన్, మయన్మార్, కంబోడియా మొదలైన 15 దేశాల సివిల్ సర్వెంట్లకు శిక్షణ ఇచ్చింది.

కంటెంట్ ,డెలివరీకి ప్రసిద్ధి చెందిన ఈ సామర్థ్య పెంపు కార్యక్రమానికి చాలా డిమాండ్ ఉంది. ఎన్ సి జి జి వివిధ దేశాలతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సివిల్ సర్వెంట్లను వారి అవసరానికి అనుగుణంగా చేర్చడానికి తన సామర్థ్యాన్ని విస్తరిస్తోంది.

## జీతాలపై ప్రశ్నించిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల జగన్ సర్కార్ కక్ష సాధింపు

అమరావతి జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉద్యోగుల జీతాలపై ప్రశ్నించిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై జగన్ సర్కార్ కక్ష సాధింపులకు దిగింది. సకాలంలో జీతాలు పెన్షన్‌లు చెల్లించడం లేదని, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు ఇవ్వటం లేదని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు ఫిర్యాదు చేయడంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నేరుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణకు సాధారణ పరిపాలన శాఖ (హెచ్‌ఆర్) నుంచి నోటీసులు జారీ చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి అనేక వేదికలు ఉండగా, గవర్నర్ వద్దకు ఎందుకు వెళ్లారంటూ నోటీసులిచ్చారు. క్రమశిక్షణా ఉల్లంఘన కింద ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఎందుకు రద్దు చేయకూడదంటూ నోటీసులో పేర్కొంటూ.. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలంటూ నోటీసు జారీ చేశారు.కాగా ఈ నెల 19వ తేదీన జగన్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేసేందుకు రాజ్‌భవన్ కు ఏపీ ఉద్యోగ సంఘాల నాయకులు (వెళ్లారు. ఏపీ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ, వారితోపాటు మరో ఆరుగురు గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం సకాలంలో చెల్లించలేక పోతోందంటూ ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల బకాయిలు, పెన్షన్ల చెల్లింపుకు గవర్నర్ జోక్యం చేసుకోవాలని, లేకపోతే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడతారని, ఇప్పటికే రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. 15వ తేదీ వరకు జీతాలు పడుతునే ఉంటాయని, పెన్షన్ల పరిస్థితి అలాగే ఉందని.. ఈ అంశాలన్ని గవర్నర్‌కు వివరించిన విషయం తెలిసిందే.

# మొట్టమొదటి ఇంట్రానాసల్ వ్యాక్సిన్ అభివృద్ధిలో ప్రధాన సహకారాన్ని అందించినందుకు సైన్స్ & టెక్నాలజీ ఇంచార్జ్ మంత్రిగా తాను గర్విస్తున్నాం- డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

న్యూఢిల్లీ, జనవరి 23:కేంద్ర సైన్స్ ఢ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రపంచంలోనే మొట్టమొదటి నాసికా వ్యాక్సిన్‌ను తయారు చేసినందుకు "టీమ్ బయోటెక్"ని ప్రశంసించారు.

మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డిబిటి) మరియు దాని పిఎస్‌యు, బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ (బిఐఆర్ఏసీ)లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బిబిఐఎల్) ద్వారా కొవిడ్‌కు ప్రపంచంలోనే మొట్టమొదటి ఇంట్రానాసల్ వ్యాక్సిన్ అభివృద్ధిలో ప్రధాన సహకారాన్ని అందించినందుకు సైన్స్ ఢ టెక్నాలజీ ఇంచార్జ్ మంత్రిగా తాను గర్విస్తున్నానని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

దీనిని సాధ్యం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి డాక్టర్ జితేంద్ర సింగ్ పూర్తి క్రెడిట్ ఇచ్చారు. పిఎం మోదీ వ్యక్తిగత జోక్యం మరియు క్రమమైన పర్యవేక్షణ "మిషన్ కోవిడ్ సురక్ష'' ప్రారంభించడానికి ప్రేరణనిచ్చిందని, ఇది ఆత్మనిర్భర్ భారత్‌ను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థాయిని పెంచిందని అన్నారు. టీకా అభివృద్ధి మరియు తయారీ కేంద్రం ద్వారా భారతదేశ సైన్స్ అండ్ టెక్నాలజీ సామర్థ్యాల బలాన్ని ప్రదర్శిస్తుందని..ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఆయన అన్నారు.

ఉత్పత్తి అభివృద్ధి మరియు క్లినికల్ ట్రయల్స్ "మిషన్ కోవిడ్ సురక్ష" కింద బయోటెక్నాలజీ శాఖ మరియు బిఐఆర్ఏసి ద్వారా నిధులు సమకూర్చబడిందని మంత్రి వివరించారు. ఈ వ్యాక్సిన్ ప్రాథమికంగా రెండు డోస్ షెడ్యూల్‌లో, హోమోలాగస్ బూస్టర్ డోస్‌ల కోసం 18 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి అత్యవసర పరిస్థితుల్లో పరిమితం చేయబడిన ఉపయోగం కింద ఆమోదం పొందిందని ఆయన తెలిపారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ పరిధిలోని స్వయంప్రతిపత్త సంస్థ అయిన న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (ఎన్ఐఐ) ప్రయోగదశలో పాల్గొనేవారిలో టీకా-ప్రేరిత సార్స్-కోవ్-2 నిర్దిష్ట దైహిక మరియు శ్లేష్మ సెల్యులార్ రోగనిరోధక ప్రతిస్పందనలను పరిశీలించడానికి దాని ''హ్యూమన్ ఇమ్యూన్ మానిటరింగ్ మరియు టి-సెల్ ఇమ్యునోఅస్సే ప్లాట్‌ఫారమ్"ను ఉపయోగించుకుంది.

ఇంటరాక్టివ్ రీసెర్చ్ స్కూల్ ఫర్ హెల్త్ అఫైర్స్ (ఐఆర్ఎస్‌హెచ్ఏ), పుణే (డిబిటి బిఐఆర్ఏసి మద్దతు) మూడు ట్రయల్ సైట్‌ల నుండి వైరస్ న్యూట్రలైజింగ్ యాంటీబాడీస్ టైటర్‌ను లెక్కించడానికి ''ప్లాక్ రిడక్షన్ న్యూట్రలైజేషన్ అస్సే" (పిఆర్ఎన్‌టీ)ని పూర్తి చేసింది.

టీకా అనేది ప్రీ-ఫ్యూజన్ స్టెబిలైజ్ స్పైక్ ప్రొటీన్‌తో కూడిన రీకాంబినెంట్ రెప్లికేషన్ డెఫిషియెంట్ అడెనోవైరస్ వెక్టర్డ్ వ్యాక్సిన్. ఈ టీకా అభ్యర్థి విజయవంతమైన ఫలితాలతో ఎ, ఎఎ మరియు ఎఎఎ క్లినికల్ ట్రయల్స్‌లో మూల్యాంకనం చేయబడ్డారు. నాసికా చుక్కల ద్వారా ఇంట్రానాసల్ డెలివరీని అనుమతించడానికి ఇది ప్రత్యేకంగా రూపొందించబడింది. సులభంగా నిల్వ చేయడానికి మరియు పంపిణీ చేయడానికి టీకా 2-8 ఢీ అ వద్ద స్థిరంగా ఉంటుంది.

ఇంతకుముందు 12 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు మరియు పెద్దలకు అందించడానికి కోవిడ్ -19 కోసం ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు భారతదేశం యొక్క స్వదేశీంగా అభివృద్ధి చేసిన డిఎన్ఏ ఆధారిత వ్యాక్సిన్ జైకోవ్-డి కూడా డిబిటి పిఎస్‌యు అయిన బిఐఆర్ఏసీ ద్వారా 'మిషన్ కోవిడ్ సురక్ష' కింద సైన్స్ ఢ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలోని బయోటెక్నాలజీ విభాగం (డిబిటి) భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది.

# వేములవాడ ఆలయానికి అంబులెన్స్ అందజేత




మెదక్, జనవరి 23 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ రాజరాజేశ్వరి ఆలయానికి సోమవారం రాజమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ అంబులెన్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్దిరోజుల క్రితం ఆసుపత్రి ప్రాంగణంలో ఓ భక్తుడికి గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించడంలో ఆలస్యం కావడంతో ఆ భక్తుడు మృతి చెందాడని.. ఈ విషయం తనను ఎంతో బాధ పెట్టిందని తెలిపారు. ఇలాంటి సంఘటన తిరిగి జరగవద్దని తన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయానికి ఉచితంగా అంబులెన్స్ అందించడం జరిగిందని తెలిపారు. తన ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుధా చరణ్, ప్రదీప్, అప్పారావు, బిఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లోనూ విశాఖపట్నం ఎంపీగా జేడి లక్ష్మీనారాయణ పోటీ

**-తన భావాలకు ఆలోచనలకు తగినట్లుగా ఉండే పార్టీని ఎంపిక**

**- తనకు ఏ పార్టీ నచ్చకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ**

అమరావతి జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఎన్నికల్లోనూ విశాఖపట్నం నుంచే ఎంపీగా పోటీ చేస్తానని లక్ష్మీనారాయణ తేల్చిచెప్పారు. జనసేనలోనే ఆయన చేరే అవకాశం ఉందని అంటున్నారు. లక్ష్మీనారాయణ సైతం కాపు సామాజికవర్గానికి చెందినవారే.వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో జగన్ను హైదరాబాద్లో విచారించింది జేడీ లక్ష్మీనారాయణే కావడం గమనార్హం. అప్పుడు సీబీఐ జాయింట్ డైరెక్టర్గా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.కాగా వివిధ టీవీ చానెళ్లకు యూట్యూబ్ చానెళ్లకు ఇటీవల కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక మీడియా సంస్థతో మాట్లాడిన లక్ష్మీనారాయణ వచ్చే ఎన్నికల్లో పొత్తులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం జనసేన మధ్య పొత్తుంటుందని ఎక్కడా చెప్పలేదన్నారు. ఈ రెండు పార్టీలు కలిస్తే వైఎస్సార్సీపీపై ఖచ్చితంగా ప్రభావం ఉంటుందని చెప్పారు.

టీడీపీ?జనసేన మధ్య పొత్తు కుదిరితే సీట్ల పంపకాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉందన్నారు. అలాగే సమీకరణాలు ఎలా మారతాయన్నది కూడా ముఖ్యమేనన్నారు. పరిపాలించడానికి ప్రజలు ఐదేళ్ల కాలానికి అధికారం ఇచ్చారని పాలించలేమని భావిస్తే చేతులు ఎత్తేయాలన్నారు. అంతేకానీ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం సరికాదన్నారు.

విశాఖపట్నం నుంచి మరోసారి తాను పోటీ చేస్తానని తెలిపారు. తన భావాలకు ఆలోచనలకు తగినట్లుగా ఉండే పార్టీని ఎంపిక చేసుకుంటానని వెల్లడించారు. తనకు ఏ పార్టీ నచ్చకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగుతానని స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్ పై సినీ నటుడు అలీ పోటీ చేస్తానంటున్నారని.. ఈ వ్యాఖ్యలపై స్పందించాలని కోరగా ఇలాంటి వాటిని ప్రచారంలో పెట్టి రాష్ట్రంలో ఉన్న అసలు సమస్యలను పార్టీలు పక్కదారి పట్టిస్తున్నాయని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి గురించి నిరుద్యోగం గురించి ఎవరూ మాట్లాడకుండా.. వాటిని పక్కదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగానే అలీ పోటీ చేస్తారు అంటూ ఇలాంటి వార్తలను ప్రచారంలో పెడుతున్నారని చెప్పారు. ప్రధాన విషయాలను పక్కదారి పట్టించడానికి ఇది కూడా ఒక స్ట్రాటజీ కావొచ్చన్నారు.ప్రతి పార్టీకి అనుబంధంగా బలమైన సోషల్ మీడియా విభాగాలు ఉన్నాయని లక్ష్మీనారాయణ గుర్తుచేశారు. వీటిని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి అంశాలతోనే ప్రజల్ని బిజీగా ఉంచుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు. అలీ పవన్ కల్యాణ్ పై పోటీచేయవచ్చని పార్టీ ఆదేశిస్తే పోటీచేస్తారని అందులో తప్పు పట్టాల్సిందేమీ లేదన్నారు. తనను కూడా ఒకవేళ తన పార్టీ అధిష్టానం ఫలానా చోట పోటీ చేయాలని కోరితే పోటీ చేయకతప్పదన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు సరికాదని అవి చేసేవారి స్థాయిని దిగజారుస్తాయని లక్ష్మీనారాయణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలు ప్రజల సమస్యల గురించే మాట్లాడాలని కోరారు.తన పేరు ముందు ఉండే జేడీ అంటే జనతా దోస్త్ అనే అర్థం కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా తమ ఫౌండేషన్కు జాయింట్ ఫర్ డెవలప్మెంట్ అని పేరు పెట్టినట్లు తెలిపారు.ఇక నారా లోకేష్ పాదయాత్రపై జేడీ తనదైన శైలిలో స్పందించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు జగన్ షర్మిల కూడా పాదయాత్రలు చేశారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలు తెలియడం రాజకీయ నేతలకు ముఖ్యమన్నారు.

# అక్కడ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు మించిన సమస్యే లేదు: రాహుల్‌గాంధీ

శ్రీనగర్:, జనవరి 23:కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు దశకు చేరుకుంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన యాత్ర.. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు వివిధ రాష్ట్రాలను చుడుతూ చివరకు జమ్ముకశ్మీర్‌కు చేరుకుంది. కశ్మీర్‌లోనే రాహుల్‌గాంధీ తన యాత్రను ముగించనున్నారు.

ఈ క్రమంలో ఇవాళ జమ్ములోని సత్వార్ పట్టణానికి రాహుల్ భారత్ జోడో యాత్ర చేరింది. ఈ సందర్భంగా కశ్మీర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రాహుల్‌గాంధీ.. జమ్ముకశ్మీర్‌లో రాష్ట్ర హోదా పునరుద్ధరణకు మించిన సమస్యే లేదని వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లో రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ తన సర్వశక్తులను ఒడ్డుతుందని అన్నారు.

అంతకుముందు రాహుల్‌గాంధీ జమ్ము నగరంలోని శ్రీ రఘునాథ్‌జీ ఆలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తన భారత్ జోడో యాత్రను కొనసాగించారు.

# 2023 బడ్జెట్‌లో కొన్ని కఠిన చర్యలు ఉండబోతున్నాయా?..

న్యూఢిల్లీ జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మరో వారం రోజుల్లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ 2023లో కొన్ని కఠిన చర్యలు ఉండబోతున్నాయా?.. మూలధన వ్యయాల్లో కోత ఖాయమా?.. ఆర్థిక సంవత్సరం 2024లో ఎదురవ్వబోయే ప్రతికూల పరిస్థితులకు సంసిద్ధతే ఇందుకు కారణమా? అనే ప్రశ్నలకు ఔననే విశ్లేషణలే వినిపిస్తున్నాయి. బడ్జెట్ 2023లో మూలధన వ్యయాల వృద్ధి నెమ్మదించొచ్చునని రాయిటర్స్ సంస్థ పోల్‌లో ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. పన్ను ఆదాయ వనరుల్లు అంచనాకు తగ్గట్టు లేకపోవడంతో మూలధన వ్యయాలకు బ్రేకులు పడొచ్చని విశ్లేషించారు. తత్ఫలితంగా అల్పాదాయ వర్గాలు గణనీయంగా ప్రయోజనం పొందుతున్న ఆహారం, ఫెర్టిలైజర్స్ సబ్సిడీల్లో కోత విధించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీ నిధులు రూ.5 లక్షల కోట్ల కేటాయించొచ్చని అంచనావేస్తే 26 శాతం తగ్గుదలతో రూ.3.7 లక్షల కోట్లకు కుదించడాన్ని ఇందుకు కారణంగా చూపుతున్నారు. పోల్‌లో పాల్గొన్న ఆర్థికవేత్తలు ఇదే విషయాన్ని పేర్కొన్నారు. అయితే ఈ చర్యలు లక్షలాది మందిపై ప్రభావం చూపించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

### నెమ్మదించనున్న ప్రభుత్వ వ్యయాలు..

ఆర్థిక సంవత్సరం 2019-20 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండింతలకుపైగా మూలధన వ్యయాలను పెంచింది. ఇదే సమయంలో ప్రైవేటు పెట్టుబడులు కూడా గణనీయం పెరిగాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరం 2024లో ప్రభుత్వ పెట్టుబడుల వృద్ధి నెమ్మదించొచ్చని ఆర్థికవేత్తలు విశ్లేషించారు. రాయిటర్స్ పోల్‌లో పాల్గొన్న ఆర్థికవేత్తల్లో 39 శాతం మంది ఇదే విషయాన్ని పేర్కొన్నారు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.7.5 లక్షల కోట్లు కాగా.. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024కు సంబంధించి స్వల్పంగా 17 శాతం పెరుగుదలతో రూ.8.85 లక్షల కోట్లుగా ఉండొచ్చని విశ్లేషించారు. అయితే ప్రైవేటు పెట్టుబడులు అంత ఆశాజనకంగా లేవు కాబట్టి ప్రభుత్వ పెట్టుబడులు ఎక్కువగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. 2014 నుంచి ప్రైవేటు పెట్టుబడులు తగ్గుతున్నాయని ప్రస్తావిస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించిన నేపథ్యంలో ప్రైవేటు రంగ పెట్టుబడులు మరింత తగ్గొచ్చని విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణలు, అంచనాలు ఎంతవరకు నిజమవుతాయో ఫిబ్రవరి 1 వరకు వేచిచూడాల్సిందే.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ విజేతలతో జనవరి 24 వ తేదీ న సమావేశం కానున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 23:ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పిఎమ్ఆర్ బిపి) విజేతల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 24 వ తేదీ నాడు సాయంత్రం పూట 4 గంటల వేళ లో తన నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్ లో సమావేశం కానున్నారు.

భారతదేశం ప్రభుత్వం బాలలకు వారి యొక్క అసాధారణమైన కార్యసాధన కు గాను 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాల' ను ఆరు కేటగిరీల లో ప్రదానం చేస్తున్నది. నూతన ఆవిష్కరణ, సామాజిక సేవ, విద్య సంబంధి, క్రీడలు, కళ మరియు సంస్కృతి, ఇంకా సాహసం .. ఇవే ఆ ఆ ఆరు కేటగిరీ లు. ప్రతి ఒక్క పురస్కార విజేత కు ఒక పతకాన్ని, ఒక లక్ష రూపాయల నగదు బహుమతి ని మరియు ఒక ధ్రువపత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం, పిఎమ్ఆర్ బిపి-2023 కోసం, దేశం లోని వివిధ ప్రాంతాల నుండి 11 మంది పిల్లల ను వివిధ కేటగిరీల లో బాల శక్తి పురస్కారాల కు గాను ఎంపిక చేయడమైంది. పదకొండు రాష్ట్రాల కు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కు చెందిన ఆరుగురు బాలురు మరియు ఐదుగురు బాలిక లు పురస్కార విజేతల లో ఉన్నారు.

# బిటి రోడ్డు ప్రతిపాదన పనులను పరిశీలించిన ఎ ఈ సురేష్, ఐలయ్య



మహబూబాబాద్, జనవరి 23(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని చిట్యాల ఎల్కా చెరువు మీదగా రాంచంద్రు తండా వరకు బి టి రోడ్డు ప్రతిపాదన పనులను పంచాయతీరాజ్ ఎ ఈ సురేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.

వారు మాట్లాడుతూ ఈ రోడ్డు వలన గ్రామప్రజలకు మరియు తండా ప్రజలకు రవాణా, విద్య, వైద్యం మరింత సులభంగా ఉంటుందని తెలిపారు. రైతులకు కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రు తండా సర్పంచ్ జాటోత్ చిలుకమ్మహేమని, నాయకులు జాటోత్ దాస్రు, మొగులగాని హరీష్, కొయ్యేడి యాకయ్య,పాలవెల్లి సోమేశ్వర్, జాటోత్ కిషన్, ముజీబ్, జాటోత్ జమాల్ పతి,ఈదురు యాకయ్య, సైదులు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచిత అల్పాహారం- ఎమ్మెల్యే అరూరి




వరంగల్, జనవరి 23:వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలు జరిగే వరకు సాయంత్రం సమయంలో ఉచిత అల్పాహారం అందించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాటాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రతీ సంవత్సరం మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం నియోజకవర్గ పరిధిలో సుమారు 2400మంది విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో ఉచిత అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని 30రోజులకు పైగా నిర్వహించేందుకు అవసరమైన నిధులను సంబంధిత విద్యా శాఖ అధికారులకు, హెడ్ మాస్టర్లకు అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాల ను సద్వినియోగం చేసుకొని 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ సీఈవో కొయ్యల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కాట్రోజు రాజు, మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, జడ్పీటీసీ బానోత్ సింగ్ లాల్, కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చరిత్రహీనుడిగా మిగిలిపోతారు : మంత్రి జగదీశ్‌రెడ్డి




నల్గొండ, జనవరి 23:: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి పథకాలతో ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగిందని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఓ పెద్ద మనిషి నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 15 ఏళ్లుగా మంత్రిగా ఉండి మంచినీళ్లు , రోడ్లు అందుబాటులోకి తేలేకపోయారన్నారు. నల్గొండ జిల్లా నిడమనూరు

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఎంపీ లింగయ్య యాదవ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భగవత్, భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు రామచంద్ర నాయక్, తిప్పన విజయ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో మంచినీళ్ల సౌకర్యం లేదని, విద్యుత్ కూడా ఆరుగురు మాత్రమే అందుతుందన్నారు. దేశంలో తెలంగాణలోనే 24 గంటల విద్యుత్ అందుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎవరు వచ్చినా సీఎం కేసీఆర్‌ను ఏం చేయలేరని, 60 సంవత్సరాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్, బీజేపీ ఏం అభివృద్ధి చేశారో బేరీజు వేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ తర్వాత తెలంగాణ ఆకలితో ఉన్నవారు ఎవరూ లేరని అన్ని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయన్నారు.

దేశాన్ని అధోగతి పాలు చేసింది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలేనని, 2014లో మోదీ దేశంలో తిరిగి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ఖాతాల్లో జమ చేస్తానని చెప్పారని.. ఇంకా ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు. రూ.2వేలనోట్లతో బీజేపీ నల్లధనం దాచుకుందని, ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్న మోదీ చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడన్నారు. గుజరాత్‌లో ఇప్పుడు పవర్ హాలీడులున్నాయని, బీఆర్ఎస్‌ను చూసిన తర్వాత బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వణుకుపడుతుందన్నారు. ఏపీలో కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఈ దేశ రైతాంగాన్ని కాపాడాలనే తపన కేసీఆర్‌కు ఉందని, అందుకు బీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు.

# భారీగా ఏర్పడనున్న ఖాళీలు

అమరావతి: జనవరి 23:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించాల్సిన ఉద్యోగులు, అధికారులు రానున్న ఎనిమిది సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేయనున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సరైన నియామకాల ప్రక్రియ చేపట్టాలని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారిక లెక్కల ప్రకారమే లక్ష మందికి పైగా ఉద్యోగులు, అధికారులు 2031 నాటికి పదవీ విరమణ చేయనున్నారు. కొన్నేళ్లుగా సరైన నియామకాలు లేకపోవడం వల్ల భారీగా ఖాళీలు ఏర్పడుతున్నాయి. నాలుగో తరగతి ఉద్యోగుల నుంచి గ్రూప్-1 వరకు ఆశించిన స్థాయిలో నియామకాలు జరగడం లేదు. ఇప్పుడు కొన్ని నియామకాలు జరుగుతున్న ప్పటికీ.. వాటికన్నా పదవీ విరమణ చేసే వారి సంఖ్య భారీగా ఉంటోంది. భవిష్యత్తులో ఇదే సమస్యగా మారనుంది.

తాజాగా తెలిసిన సమాచారం మేరకు 2031 నాటికి 1,17,355 మంది పదవీ విరమణ చేయనున్నారు. కాగా అప్పటి వరకు రూ.2,73,780 కోట్లు చెల్లించాల్సి వుంది. ఉద్యోగుల పదవీ విరమణ పరిమితి పెంచడం వల్ల 2022- 2023 సంవత్సరాల్లో పదవీ విరమణ చేసే వారు లేరు. అయినా ప్రభుత్వం 2022లో రూ. 17,205 కోట్లు పించన్ చెల్లించగా 2023లో రూ. 18,237 కోట్లు పెన్షన్ కింద చెల్లించాల్సి వుంది. 2024లో 13,643 మంది పదవీ విరమణ చేయనుండగా రూ. 24,520 కోట్లు, 2025లో 13,583 మందికి రూ. 26,479 కోట్లు, 2026లో 14,095 మందికి రూ. 27,795 కోట్లు, 2027లో 14,905 మందికి రూ. 25,321 కోట్లు చెల్లించాల్సి వుంది.

అలాగే 2028లో 14,734 మంది రిటైర్ కానుండగా రూ. 30,276 కోట్లు, 2029లో 14,620 మందికి రూ. 31,343కోట్లు, 2030లో 16,227మందికి రూ. 33,358 కోట్లు, 2031లో 15,548మంది పదవీ విరమణ చేయనుండగా రూ. 34,252కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి వుంది.

ఆ తరువాత 2024 నుంచి వరుసగా రిటైర్‌మెంట్ తీసుకునే ఉద్యోగులు పెరగనున్నారు. 2024లో 13,643 మంది పదవీయ విరమణ చేయనుండగా, అక్కడి నుంచి ప్రతియేటా వారి సంఖ్య పెరగనుంది. 2030 వరకు భారీగా పెరుగుతుండగా, 2031లో మాత్రం కొద్దిగా తగ్గనుంది. పదవీ విరమణ చేసే వారి సంఖ్య పెరిగే కొద్దీ వారికి చెల్లించాల్సిన పింఛను మొత్తం కూడా అంతే స్థాయిలో పెరుగుతోంది. 2024 నుంచి 2031 వరకు ఎనిమిదేళ్లలో ఏకంగా రూ. 2,73,780 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఒక అంచనా. అత్యధికంగా 2031లో ఒక్క సంవత్సరమే రూ. 34,252 కోట్లు-పింఛనుదారులకు చెల్లించాల్సి ఉంటుంది.

# బీసీలకు చట్టసభల్లో 27 శాతం రిజర్వేషన్ల కై చలో ఢిల్లీ

**-రాజ్యాధికారం మా జన్మహక్కు - బీసీ రాజ్యాధికార సమితి**

**-మార్చ్ లో 10 వేల మందితో ఉత్తర తెలంగాణ కేంద్రంగా భారీ బహిరంగ సభ**

**-ధికారం కోసం భవిష్యత్ ఉద్యమాలను తీవ్రతరం చేస్తాం**

**-బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులుగా దాసు సురేష్**

హైదరాబాద్ జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బీసీలకు చట్టసభల్లో 27 శాతం రాజకీయ రిజర్వేషన్లను చట్టబద్ధం చేసే విధంగా అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు బీసీల ఓట్ల పై అనివార్యతను ఏర్పరచి బలమైన దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి బీసీ రాజ్యాధికార సమితి సన్నద్ధమయ్యింది..ఈ క్రమంలో సోమవారం బాగ్ లింగం పల్లి లోని కేంద్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ముఖ్య కార్యవర్గం దాసు సురేశ్ నేతృత్వంలోనే భవిష్యత్ బీసీ కార్యక్రమాలను బలంగా నిర్వహించే విధంగా, క్షేత్ర స్థాయి , అసెంబ్లీ పార్లమెంటు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసే విధంగా ఆమోదం తెలియజేస్తూ అధ్యక్షుడిగా నియమించారు.తనపై నమ్మకంతో 2 సంవత్సరాల కాలం అధ్యక్షుడి భాధ్యతలు అప్పగించిన ముఖ్య బీసీ నాయకులకు దాసు సురేశ్ కృతజ్ఞతలు తెలిపారు.. తదనంతరం అధ్యక్షులు దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో , రాష్ట్రంలో రాజ్యాధికారం బీసీల జన్మహక్కు అని ఉద్ఘాటించారు.. గత ఐదువేల సంవత్సరాల నుండి భారత దేశంలో బీసీలు ఈ సమాజానికి అవసరమైన కూడు,గూడు,గుడ్డను అందిస్తూ సమాజపు అవసరాలను తీరుస్తూ, అనేక సామాజిక అవమానాలను భరిస్తూ, తమ ఉత్పత్తి , సేవల ద్వారా ధనాన్ని, విలువను సృష్టిస్తూ ప్రభుత్వానికి టాక్సులు చెల్లిస్తూ తీవ్రమైన భారాన్ని మోస్తున్నా, ఈ ప్రభుత్వాలకు బీసీల బాగోగులపై కనికరం కలగడం లేదన్నారు.. సంపద సృష్టించేది తామైతే ఫలితాన్ని మాత్రం అగ్రవర్ణ దోపిడీ దారులు అనుభవిస్తున్నారన్నారు.. అందుచేతనే రైతు , చేనేత సోదరుల ఆత్మహత్యలు నేటికీ సమాజంలో కొనసాగుతున్నాయన్నారు.. ఈ పరిస్థితిని సంపూర్ణంగా ప్రక్షాళన చేయడానికి , పేద వాడి కష్టార్జితాన్ని పేద వాడే అనుభవించే విధంగా సామాజిక ప్రక్షాళనకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు.మండల్ కమిషన్ సిఫార్సులను అనుసరించి బిసి లకు విద్యా ఉద్యోగ రంగాలలో 1992 నుండి కొనసాగుతున్న 27 శాతం రిజర్వేషన్లను ఇటీవల మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమ క్యాబినెట్ లో సహితం అనుసరించడం ఆహ్వానించదగిన విషయమని పేర్కొన్నారు .. ఇదే విషయాన్ని బీసీ లకు అనుకూలించే విధంగా చట్ట సభల్లో 27 శాతం రిజర్వేషన్ లను విద్య ఉద్యోగ రంగాలతో బాటు రాజకీయ రంగంలో సైతం అవలంభింప జేసే విధంగా రాజ్యాంగ సవరణను కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్వహించే విధంగా ,ఢిల్లీ కేంద్రంగా దేశవ్యాప్త ఉద్యమాలను తీవ్రతరం చేయనున్నామని దాసు సురేశ్ తెలిపారు.. మార్చ్ నెల లో ఉత్తర తెలంగాణా కేంద్రంగా 10,000 మంది బీసీల లతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.. నిర్వహించబోయే ఈ బృహత్తర కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రజలు ,అన్ని రాజకీయ పార్టీల లోని బిసి నాయకులు, కవులు కళాకారులు కార్మిక సంఘాల నాయకులు బిసి జర్నలిస్టులు పెద్ద ఎత్తున కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు వీజీఆర్ నారగోని , దొంత ఆనందం , రాష్ట్ర కమిటీ సభ్యులు హరీష్ గౌడ్ ,బొంగు ముత్తయ్య యాదవ్ , కృష్ణ చందర్ , కృష్ణ యాదవ్ , సోమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు




# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి .... !

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .**

సంగారెడ్డి, జనవరి 23(నేటి నిజం ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన



పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అధికారులు తమ శాఖకు వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అర్జీ దారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించగలిగినదైతే పరిష్కరించాలని లేనట్లయితే, వారికి పరిష్కారం కాకపోవడానికి గల కారణాన్ని వివరించాలని తెలిపారు.

ప్రజావాణిలో మొత్తం (55) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి (30), ఇతర శాఖలకు చెందినవి (25) దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు,తదితర సమస్యలపై ఆర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను ఒక్కతాటి పైకి తెస్తా..పార్టీని అధికారంలోకి తీసుకొస్తా..

**-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన**

నాగర్ కర్నూలు జనవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);చుక్కాని లేని నావలా తయారైన కాంగ్రెస్ ను ఒక్కటి చేసే ప్రయత్నాలను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేస్తున్నారు. ముఖ్యంగా కేసీఆర్ అంటే పడని.. మోసానికి గురైన దళితులు గిరిజనులను రేవంత్ రెడ్డి టార్గెట్ చేశారు. తాజాగా నాగర్ కర్నూలు జిల్లా బిజినేపల్లిలో దళిత గిరిజన ఆత్మగౌరవం పేరుతో కాంగ్రెస్ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తానని.. కాంగ్రెస్ ను ఒక్కతాటి పైకి తెస్తానని సంచలన ప్రకటన చేశారు. అధిష్టానం నిర్ణయించిన వారిని సీఎం కుర్చీపై కూర్చోబెట్టే వరకూ విశ్రమించనని సంచలన ప్రకటన చేశారు. దొరకలు బీఆర్ఎస్ ఉందని.. పెట్టుబడిదారులకు బీజేపీ ఉందని.. అయితే దళిత గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దళిత గిరిజనులను బీఆర్ఎస్ నేతలు అవమానిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణకు దళితుడు కాదు దరిద్రుడు సీఎం అయ్యారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్ ను తరిమికొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.టీపీసీసీ ఇన్ చార్జిగా మాణిక్ రావ్ థాక్రే వచ్చాక పార్టీలో గొడవలన్నీ సమసిపోయాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు పార్టీలో కలిసి పనిచేస్తున్నామని.. కేసీఆర్ ను ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతలంతా పనిచేస్తారని రేవంత్ రెడ్డి తెలిపారు.పాలమూరు జిల్లాలో కట్టిన ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో



నిర్మించినవేనని అన్నారు. ప్రాజెక్టులపై ప్రశ్నించిన నాగం జనార్ధన్ రెడ్డి. అతడి వెంట వచ్చిన గిరిజనుల పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరించారని ఆరోపించారు.మాణిక్ రావ్ థాక్రే వచ్చాక కోమటిరెడ్డి అలకవీడి గాంధీభవన్ వచ్చి రేవంత్ రెడ్డితో భేటి అయ్యారు. కాంగ్రెస్ లో అసంతృప్తిని తగ్గించారు. ఇప్పుడు నేతలంతా ఒక్కతాటిపైకి వచ్చి నాగర్ కర్నూలులో నినదించారు. చూస్తుంటే అధికారం దిశగా కాంగ్రెస్ ను రేవంత్ రెడ్డి నడిపించేలానే కనిపిస్తున్నాడు.

# నన్ను గవర్నర్ పదవి నుంచి తప్పించండి.. ప్రధానికి కోశ్యారి వినతి

న్యూఢిల్లీ, జనవరి 23:ముంబై - మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి తప్పించండి అని ప్రధాని నరేంద్ర మోడీని మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారి అభ్యర్థించారు.

ఈ మేరకు రాజ్ భవన్ ఒక ప్రకటనను విడుదల చేసింది. మిగిలిన జీవితాన్ని చదవడానికి, రాయడానికి, ఇతర కార్యక్రమాలకు ఉపయోగించాలని కోరుకుంటున్నానని గవర్నర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మహారాష్ట్ర వంటి గొప్ప రాష్ట్రానికి నేను సేవలందించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సాధువులు, సంఘ సంస్కర్తలు, వీర యోధులు నడియాడిన నేల ఇది అని గవర్నర్ పేర్కొన్నారు.కాగా, ఇటీవల మోడీ మహారాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలో తన కోరికను ఆయనకు చెప్పానని కోశ్యారి తెలిపారు. పదవి నుంచి తప్పించాలని కోరుకున్నట్లు మోడీకి తెలియజేసినట్లు కోశ్యారి ట్వీట్ చేశారు. ప్రధాని మోడీనుంచి తాను ఎల్లప్పుడూ ప్రేమ, ఆప్యాయతలు పొందుతున్నాను. ఆ మాదిరిగానే మోడీ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు.

